రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఎల్‌బీనగర్/మలక్‌పేట నియోజకవర్గాల పరిధిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల నేతలు, సామాజిక కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డా.బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ ఎల్‌బీనగర్ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ, మాజీ మంత్రులు ఈటల రాజేందర్, పట్నం మహేందర్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. – మన్సూరాబాద్


ఎల్‌బీనగర్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


ఎల్‌బీనగర్‌లో .. బీజేపీ నేతలు ఈటల రాజేందర్, సామ రంగారెడ్డి


ఎల్‌బీనగర్‌లో..కాంగ్రెస్ నాయకులు మధుయాష్కీ, పట్నం మహేందర్‌రెడ్డి


ఎల్‌బీనగర్‌లో నివాళులర్పిస్తున్న ఆడాల రమేష్, కొంగరి నర్సింహారావు


ఎల్‌బీనగర్‌లో.. మాల మహానాడు ఎల్‌బీనగర్ అధ్యక్షుడు చింతపల్లి


ఎల్‌బీనగర్‌లో.. కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ


కొత్తపేటలో వర్కర్స్ పార్టీ కార్యాలయంలో.. రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగాచారి తదితరులు


ఎల్బీనగర్‌లో అన్నదానంలో పాల్గొన్న ట్రాఫిక్ సీఐ నాగమల్లు, దప్ప వినోద్‌కుమార్


సోషలిస్టు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న కల్లుగీత కార్పొరేషన మాజీ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్


మలక్‌పేటలో.. నివాళులర్పిస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చేకోలేకర్ శ్రీనివాస్


ఎన్టీఆర్‌నగర్‌లో .. ఆర్‌కేపురం కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న గణేష్, చిలుక ఉపేందర్‌రెడ్డి


మహనీయుల చిత్రపటాలను ప్రదర్శిస్తున్న హాస్టల్ విద్యార్థులు


మహేశ్వరంలో.. కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి తదితరులు


పూలమాల వేస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి, బీజేపీ నేతలు సురేందర్‌రెడ్డి


నివాళులర్పిస్తున్న టీపీసీసీ కార్యదర్శి కోట్ల శ్రీనివాస్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్

కాంగ్రెస్ భారీ బైక్ ర్యాలీ

లింగోజిగూడ: అంబేడ్కర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.సుమారు 500 బైక్‌లతో సరూర్‌నగర్ నగర్ కట్ట మీద నుంచి గాంధీ బొమ్మ, కర్మన్‌ఘాట్, బైరామల్‌గూడ, సాగర్ రింగ్‌రోడ్డు, ఎల్‌బీనగర్ మీదుగా అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీలో నృత్యాలు చేస్తున్న కళాకారులు


ర్యాలీ పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయం: ఈటల


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్, వేదికపై సామ రంగారెడ్డి, పవన్‌కుమార్

నాగోలు: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మూడవసారి ప్రధాని కావడం ఖాయమని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని కాలనీ సంక్షేమ సంఘాల నాయకులతో సమతాపురి కాలనీలోని అంజిరెడ్డి గార్డెన్స్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఈటల రాజేందర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ, చరిత్ర తెలిసిన వాడిగా, తెలంగాణ ఆత్మ గౌరవం తెలిసిన వాడిగా తనపై సంపూర్ణ విశ్వాసంతో మల్కాజిగిరిలో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తూ ఈ రోజు మీ ముందుకు వస్తున్నానని తెలిపారు. వందకు వంద శాతం కేంద్రంలో వచ్చేది నరేంద్రమోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వమేనని, మల్కాజిగిరిలో మీ బిడ్డగా తనను ఆశీర్వదించాలని కోరారు. టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కేంద్రంలో అధికారంలో వచ్చే ఆస్కారం లేదని, ఈ రెండు పార్టీలకు ఓటు వేస్తే గంగలో వేసినట్టేనని అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలకు ఏం కావాలో నేరుగా నరేంద్ర మోదీని కలిసి అడిగే సత్తా తనకే ఉందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కార్పొరేటర్ పవన్ కుమార్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో భారత దేశ ఖ్యాతి నలు మూలలు పాకిందని, ప్రతి భారతీయుడు గర్వంగా తలెత్తుకుని తిరుగుతున్నాడని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఈటల రాజేందర్‌ను గెలిపించి నరేంద్ర మోదీ గారికి బహుమతిగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కొత్తపేట డివిజన్‌లోని కాలనీవాసులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలి

మన్సూరాబాద్: మే 13 ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, దేశానికి మోదీ లాంటి వ్యక్తి అవసరం ఉందని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. నాగోలు డివిజన్ పరిధి రాక్‌టౌన్‌కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌కు హాజరై మాట్లాడారు. బీజేపీ రంగారెడ్డి అర్బన్‌జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్‌యాదవ్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర వినోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన బీజేపీతోనే సాధ్యం..

చంపాపేట: దేశంలో సుపరిపాలన ఉండాలంటే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంటేనే సాధ్యపడుతుందని మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం చైతన్యపురి డివిజన్ పరిధిలోని న్యూ మారుతీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కాలనీ వాసుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. డివిజన్ కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా, పార్టీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, నాయకులు రుద్రారపు శంకర్, వినోద్, ప్రకాష్, శ్రీనివాస్, కృష్ణ, శివ, శ్రీదేవి, రామ్మనోహర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్


రాంబాబుకు కాంగ్రెస్ కండువా కప్పుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మన్సూరాబాద్: గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కత్తుల రాంబాబు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదివారం ఎల్‌బీనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కత్తుల రాంబాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి విజయానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శిగా మస్తాన్ బాషా



చంపాపేట: తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శిగా చంపాపేటకు చెందిన షేక్ మస్తాన్ బాషా నియమితులయ్యారు. ఈ మేరకు సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఉత్తర్వులు జారీ చేసి చంపాపేటలో ఆదివారం జరిగిన ఓ సమావేశంలో అందజేశారు. బాధ్యతాయుతమైన పదవిలో తనను నియమించినందుకు రాష్ట్ర పార్టీ అధిష్టానానికి, సేవాదళ్ కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం

- నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

నాగోలు: సామాజిక, సమన్యాయం అమలు చేయడంతో వైఎస్సార్ సీపీ ముందంజలో ఉందని నెల్లూరు ఎమ్మెల్యే, నరసరావుపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ఆదివారం కొత్తపేటలోని సురభి హోటల్‌లో నగరంలో ఉంటున్న ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం ప్రజలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల పార్టీ అంటే వైఎస్సార్ సీపీ అని, టీడీపీ పెట్టుబడిదారులు పార్టీ అని అన్నారు. తమ స్వార్థం కోసం టీడీపీ, జనసేన పార్టీలు బీజేపీతో పొత్తు పెట్టుకుని కుల రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో బీసీలకు సామాజిక ఆర్థికం, రాజకీయంగా సముచిత స్థానం కల్పించన ఏకైక నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ప్రజలు మెచ్చిన నాయకుడు సీఎం జగన్నకు ప్రతి ఇక్కరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. సీఎం జగన్ ప్రజలకు మంచి చేయడం నచ్చక కుటిల రాజకీయాలు చేస్తూ కొత్త డ్రామాలు ఆడుతున్న చంద్రబాబుకు, ఆయన దత్తపుత్రుడికి ఎన్నికల్లో తగ్గిన బుద్ధి చెప్పడానికి అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. నగరంలో ఉంటున్న వారు మే 13 న జరిగే సార్వతిక ఎన్నికలకు హాజరై ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.కార్యక్రమంలో వినుకొండ నియోజవకర్గానికి చెందిన వివిధ మండలాల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అనిల్‌కుమార్ యాదవ్, చిత్రంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తదితరులు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

వనస్థలిపురం: వసంత నవరాత్రుల సందర్భంగా కళాభారతి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం రాత్రి వనస్థలిపురం శారదానగర్ కాలనీలోని పంచముఖ ఆంజనేయ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్థానిక గాయనీ గాయకులచే భక్తి సంగీత విభావరి, తంగిరాల అరుణ్‌కుమార్‌చే భక్త పోతన ఏక పాత్రాభినయం నిర్వహించారు. అనంతరం కళాకారులను సత్కరించారు. కార్యక్రమంలో కళాభారతి సంస్థ కన్వీనర్ కొప్పోలు జగన్నాథరావు, రఘురామయ్య, ప్రసన్నాంజనేయులు, శివరామ ప్రసాద్, హరిప్రసాదరావు, సత్యారెడ్డి, రామకృష్ణ, మాధవరెడ్డి, కేఎల్ఎన్ రావు, యాదగిరిరావు, వేణుధర శాస్త్రి, బాబూరావు, లక్ష్మీ వీరన్న పాల్గొన్నారు.

శివగంగకాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక


ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

మన్సూరాబాద్: శివగంగా కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం కాలనీ కమ్యూనిటీ హాల్‌లో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండూరి లక్ష్మీపతిగౌడ్, ఉపాధ్యక్షుడిగా నర్సింగ్‌రావు, ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా అప్పల్ల సుబ్బారావు, కోశాధికారిగా వెంకట్రాముడు, సంయుక్త కార్యదర్శులుగా నరేందర్, వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక కార్యదర్శిగా వృషభనాథం, అనిల్‌సాగర్, సలహాదారులుగా రత్నకుమార్, భిక్షపతిరావు, వీరస్వామి, సుధాకర్‌రెడ్డి, పురుషోత్తం, వెంకటయ్య, మల్లేష్‌గౌడ్‌ను ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారులు రత్నకుమార్, వెంకటయ్య తెలిపారు.

ఇంట్లో నిద్రిస్తున్న మహిళ మెడలోని పుస్తెలతాడు చోరీ

హస్తినాపురం: ఇంట్లో ఒంటిరిగా నిద్రపోతున్న మహిళ మెడలోని బంగారు పుస్తెల తాడును గుర్తు తెలియని వ్యక్తి తెంచుకుని పారిపోయిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ వై.అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .. పోలీస్‌స్టేషన్ పరిధిలోని సచివాలయనగర్‌లో నివాసం ఉంటున్న మంగిశెట్టి భాగ్యలక్ష్మి (40) తన పడక గదిలో కిటికీ తెరిచి నిద్రిస్తుండగా ఆదివారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి కిటకీలోంచి చేయి పెట్టి భాగ్యలక్ష్మి మెడలో ఉన్న మూడున్నర తులాల బంగారు పుస్తెలతాడును తెంచుకుని పారిపోయాడు. ఉదయం లేచి చూసేసరికి మెడలోని పుస్తెలతాడు కనిపించలేదు. దీంతో కంగారుపడ్డ భాగ్యలక్ష్మి తాను పడుకున్న గది మొత్తం వెతికినా పుస్తెలతాడు కనిపించలేదు. బాధితురాలు వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆసుపత్రి నుంచి మహిళ అదృశ్యం



మౌనిక సాగర్

నాగోలు: ఆసుపత్రికి వచ్చిన మహిళా కనిపించకుండా పోయిన ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎల్‌బీనగర్ పోలీసుల కథనం ప్రకారం..హస్తినాపురం, భారతి నగర్‌కు చెందిన సూరంపల్లి ప్రవీణ్ పెద్ద కూతురు బందారి మౌనిక సాగర్(30) ప్రైవేట్ ఉద్యోగి. గతంలో సతీష్‌తో వివాహం జరిగింది. వీరికి ఏడేళ్ల వయస్సు గల కుమారుడు ఉన్నాడు. గతంలో భర్త వేధింపులు భరించలేక ఇంటి నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ తెలుసుకుని ఇంటికి తీసుకొచ్చారు. ప్రవీణ్ చిన్న కూతురు ఆరోగ్యం సరిగా లేక పోవడంతో బైరామల్‌గూడలోని అవేర్ గ్లోబల్ హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. ఈనెల 4న మౌనిక సాగర్ తన చెల్లెల్ని చూసుకోవడం కోసం ఆసుపత్రికి వచ్చింది. రాత్రి సమయంలో మౌనిక సాగర్ ఎవరికీ సమాచారం ఇవ్వకుండా ఆసుపత్రి నుంచి బయటకు వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు గమనించి ఆమె సెల్‌ఫోన్‌కు కాల్ చేస్తే స్విచ్ఛాఫ్ అని వచ్చింది. చుట్టుపక్కల ఇతర ప్రాంతాల్లో వెతికిన ప్రయోజనం లేక పోవడంతో ఆదివారం వారి కుటుంబ సభ్యులు ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత: ఇద్దరిపై కేసు నమోదు

హస్తినాపురం: రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచిన గోదాంపై పోలీసులు దాడిచేసి బియ్యంతో పాటు గోదాంను సీజ్ చేసిన ఘటన వనస్థలిపురం ఠాణా పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం..వనస్థలిపురం పీఎస్ పరిధిలోని డబుల్‌బెడ్రూం ఇళ్ల సముదాయంలోని 2వ అంతస్తులో నివాసం ఉండే నెహ్రూనాయక్ పవార్(27), అతని స్నేహితుడు రాథోడ్‌గౌరయ్య నాయక్(27) కలిసి కొంతకాలంగా పలువురి వద్ద రేషన్ బియ్యంను కొనుగోలు చేస్తున్నారు. ఆ బియ్యాన్ని ఇంజాపూర్ గ్రామ శివారు తొర్రూర్ రోడ్డులోని డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయం వద్ద గల గోదాంలో నిల్వచేసి ఇతరులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు సదరు గోదాంపై దాడి చేశారు. గోదాంలో ఉన్న 280 బస్తాలు (85 క్వింటాళ్లు) బియ్యాన్ని స్వాధీనం చేసుకొని, గోదాంను సీజ్ చేశారు.నెహ్రూనాయక్ పవార్, రాథోడ్ గౌరయ్య నాయక్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మల్కాజిగిరిలో మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగుర వేయాలి


మాట్లాడుతున్న మధుయాష్కీ గౌడ్

నాగోలు: రేవంత్ రెడ్డి ఎంపీగా గెలిపించిన మల్కాజిగిరి ప్రజలు 2019లో చారిత్రాత్మక తీర్పునిచ్చారని, అదే స్ఫూర్తితో ఈసారి కూడా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ ముఖ్యనేతల సమావేశం ఆదివారం కొత్తపేటలో ఓ హోటల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎల్‌బీనగర్ నియోజకవర్గానికి కోఆర్డినేటర్‌గా నియమితులైన ఎనుముల కొండల్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి హాజరయ్యారు. మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ, మల్కాజిగిరి ఎంపీగా గెలుపులో ఎల్‌బీనగర్ నియోజకవర్గం పాత్ర కీలక మన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎంపీగా ప్రాతినిత్యం వహించిన మల్కాజిగిరిలో మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగుర వేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి , టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిక

సైదాబాద్: దేశ ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సుపరిపాలనకు అన్ని వర్గాల వారు ఆకర్షితులవుతున్నారని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సైదాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు దశరథ్, శేఖర్‌గౌడ్‌లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వారికి కార్పొరేటర్ పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, లింగాల హరిగౌడ్, నవీన్ పటాల్ పాల్గొన్నారు.